
విక్రమార్కుడికి మౌనభంగం కలిగించిన బేతాలుడు తిరిగి చెట్టువైపుకు నడక సాగించెను. అక్కడ చెట్టు కనబడలేదు. బేతాలుడు 'ఛీ'కాకు పడిపోయి మరో చెట్టుకై వెదకసాగెను. ఎచ్చటను నివాసయోగ్యమైన చెట్టు కనబడలేదు.




అంత బేతాలుడు మ్యాట్నీ. ఫస్టు. సెకెండ్‌షోలు చూసి తిరిగి స్వప్రదేశమునకు వచ్చెను. అచ్చట చెట్టు బదులు ఒక భవనం (?) కనిపించెను ఆహా! ఏమి ప్రభుత్వం! ఒక్కరోజులో ఈ స్మశానమంతయు సిమ్మెంటు, ఇటుకలేకుండా భవనం నిర్మించినది కదా! అని కన్నుల కొద్దీ సర్‌ప్రైజ్ చెందినవాడై లోనికి అడుగుపెట్టె. ఒక మూల దుమ్ము దులుపుకొని దమ్ము లాగుచూ మర్నాటి కథకు ప్లాట్ ఆలోచించి నిద్రించె.

మర్నాడు లేచి బ్రష్ చేసుకొని పేపరు చదువుచుండగా విక్రమార్కుడు ఏతెంచె. చేత ఏవో పెట్టెలు కూడా తీసుకొని వచ్చుట చూసి బేతాలుడు ఆశ్చర్యము చెంది 'రాజా!' అని సంబోధించబోయి "ఛీఛీ! నీ 'రాజు' పదవి ఏనాడో అంతరించినది కదా! నీకు 'ఈ రోజు మంత్రి వర్గం'లో ఏ పోర్ట్‌ఫోలియో లభించినదో" అని అడుగుతూ పేపరు చూసెను. తిరిగి విక్రమార్కుని వంక చూచుచు "నీకు విసనకర్రల శాఖకు కేబినెట్ మంత్రి హోదా లభించినది. నీవద్ద ఇరువురు ఉపమంత్రులు, నల్గురు సహాయ మంత్రులు

బేతాలుడు విక్రమార్క సహితముగా కాఫీ, టిఫిను తీసుకొని సిగరెట్టు వెలిగించి స్వగృహోన్ముఖుడయ్యెను. అచట సుఖాసీనుడై మరొక్క దమ్ము లాగి "విక్రమార్కా! నిన్న రాత్రి ఎక్కువ సమయం మిగులలేదు. కావున ఒక 'మినీకథ'ను చెప్పెద వినుము:

ఒకప్పుడు "మద్"రాస్‌లో జంబునాధం అనెడి పేరుగల ఒక "నిర్"మాతగా యుండేవాడు. ఆయన ఒకసారి "సిన్"మాతీయ సంకల్పించి జోగినాధంను దర్"శకుని"గా ఎన్నుకొనిరి. జోగినాధం నూ'తన'నటీనటులను ఎన్నుకొనిరి. నటునిగా మునుస్వామిని ఎన్నుకొని అతని పేరును 'మునేష్'గా మార్చిరి.

అతడు చిత్ర పరిశ్రమకు క్రొత్తవాడైనను దర్'శకుని' సూచనలతో ఎంతో బాగుగా నటించినాడు. అతడు ఎంతో 'సిన్'సియర్‌గా ఉండేవాడు. దర్'శకుని' సూచనలు ఖచ్చితంగా అమలుజరిపేవాడు. దర్'శకుని' కాతనిపై ఎంతో సదభిప్రాయము కలిగినది. అతడు ఎంత మాం'ఛి' మూడులో ఉన్ననూ దర్శకుడు 'కట్!' అనగానే ఆగిపోయేవాడు. అతని ప్రవర్తన అందరికీ నచ్చెడిది. అతడి మొదటి పిక్చరు పూర్తి అయింది.

"ఆహా! ఏమి సినిమా అండీ! ఈ మధ్య కాలంలో ఇంత మంచి పిక్చరు చూడలేదు" అన్నారు చూసినవారు. ఆతర్వాత మునేష్‌కి అనేక సినిమా ఛాన్సులు వచ్చినవి. అతడి సినిమాలన్నీ సక్సెస్ అయ్యేవి. క్రమంగా తన రేటును పెంచేశాడు. ఇక నిర్మాతలు భరించలేని రేటుకి వచ్చేశాడు. ఇక నిర్మాతలు మరో క్రొత్త నటుడిని యెన్నుకున్నారు. అతడి పిక్చర్స్ కూడా బాగా ఆడినందున మునేష్‌కి అవకాశాలు తగ్గిపోయాయి.

ఓ శుభ ముహూర్తాన మునేష్ జోగినాధం యింటికి వెళ్ళి "గురువా! ఏదో పనిచేసుకు బ్రతుకుతున్న నన్ను యింతవాడ్ని చేశావు. బుద్ధి తక్కువై "గోల్డ్‌మెంటు ఇడ్లీ" తినడంవల రేటు పెంచాను. ఇపుడు నాకు నీవే దిక్కు" అని కాళ్ళపై పడ్డాడు. అంత జోగినాధం ఒక చిరునవ్వు నవ్వి—

"శిష్యా! ఈ పరిశ్రమనుంచి వెళ్ళడమే కానీ రావడం జరగదు. నీవు అనేక సినిమాలలో అనేక వేషాలు వేశావు. అందువలన నీ పేరును తిరిగి మునుస్వామిగా మార్చి రాజకీయనా'యాక్'డవు 'కమ్ము'" అని ప్రోత్సహించెను.

మునుస్వామి 'పార్టీ టికెట్టు' సంపాదించి తనకు తెలిసిన సినిమా నటీనటుల చేత, దర్శకులచేత ఉపన్యాసము లిప్పించి అతి స్వల్ప మెజారిటీతో సీటు సంపాదించుకున్నాడు. తర్వాత తన వేష భాషలచే ముఖ్యమంత్రిని మెప్పించి కేబినెట్ మంత్రి అయ్యాడు. ఒకనాడు అతడు 'కేబినెట్ మంత్రి' అయిన సందర్భమున సన్మాన సభ జరిగినది. జంబునాధం, జోగినాధంలకు కూడా ఆహ్వానాలందాయి.

స్వాగత సత్కారములు ముగిసినవి. మునుస్వామి తన గం"భీర్" ఉపన్యాసమును ప్రారంభించెను. రెండు గంటలు గడిచినను అతని ఉపన్యాసము పూర్తి కాలేదు. "నిర్"మాత, దర్"శకుని"తో "ఈతడు తొలుత పరిచయమైనపుడు మితభాషివలె ఉండెడివాడు. ఇప్పుడిట్టి ఉపన్యాసము ఇచ్చుచున్నాడు" అనెను. దర్శకుడు నవ్వి "ఈతని ఉపన్యాసమును ఆపివేయుట నాకొక లెఖ్ఖా! ఈతడేకాదు, ఎట్టి నటీనటుల ఉపన్యాసము నయినను క్షణ

వారు ప్రథమ వరుసలో కూర్చొని తమ శిష్యునికేసి చూడసాగిరి.

పని చేయుదురు" అని తెల్పెను. విక్రమార్కుడు మిన్నకుండెను.

తిరిగి బేతాలుడు "విక్రమార్కా! ఇంకనూ కాఫీ అయినను త్రాగలేము. అపుడే కథ నెట్లు చెప్పగలను?" అనెను. అంత విక్రమార్కుడు పళ్ళు తోముకొని ముందుకు నడచెను. బేతాలుడు అతనిని అనుసరించెను.

పి. శ్రీనివాసరావు

ములో ఆపివేయగలను" అనెను.

అంత నిర్మాత ఉప (స) న్యాసి వంక ఒక్కసారి చూసి "అతని ఉపన్యాసమును నీవాపగలిగినయెడల పదివేలరూపాయల నిత్తును. లేకున్న నీవివ్వవలెన"ని పందెం కాచెను. దర్శకుడు నిర్లక్ష్యముగా నిర్మాత వంకచూసి తిరిగి మునుస్వామివంక తిరిగి 'కట్! కట్!' అని అరచెను. మునుస్వామి ఒక్కసారి దర్శకునివంక తన ఉపన్యాసం నాపకయే క్రూరముగా చూచి తిరిగి ముఖమును మరియొక దిక్కునకు త్రిప్పుకొనెను.

దర్శకుని ముఖము వెలవెలబోయెను.

నిర్మాత మాత్రము "వెల్! వెల్!" అనెను.

బేతాలుడు యింతవరకే కథ చెప్పి "వికారమార్కా! ఎంతో సిన్సియర్‌గా వుండి, దర్శకుడు 'కట్' అనగానే యెంత మంచి మూడ్‌లోవున్నా ఆగిపోయే మునుస్వామి యిపుడెందుకు ఆగలేదు? పైగా దర్ 'శకుని' వంక క్రూరంగా యెందుకు చూశాడు? నా ప్రశ్నలకు సమాధానం తెలిసికూడా చెప్పకపోయావో నీతల ప్రతిపక్షాల చేతుల్లోనూ, మొండెం అసమ్మతి వర్గం కాళ్ళదగ్గర పడిపోతుంది" అన్నాడు.

అంత వికార మార్కుడు వికారంగా నవ్వి తన దగ్గరవున్న టేప్ రికార్డర్ బటన్ నొక్కాడు- అపుడు.

"బేతాలా! మునుస్వామి రాజకీయ నా'యాక్'డు కదా! అతడు ఏ వేషములో వున్న ఆ వేషధారులవలె వుండును. ఉదాహరణకు రైతులలో రైతుగను, కార్మికులలో కార్మికుడుగను, పేదలలో పేదగను.... ఇపుడు అతడు ఉపన్యాస వేషధారి. కావున ఉపన్యాసకుడివలెనె మధ్యన ఎవరాపినను ఆగడు."

"ఇక నీ రెండవ ప్రశ్నకు జవాబు. అతడు రాజకీయ నాయకుడు కాన కృతఘ్నత అతని కనీసార్హత. ఓటేసి గెలిపించిన ప్రజలే కంటబడరు. ఇక నీవొక లెక్కా" అని మాటలు వినిపించాయి.

రాజు(సారీ!)కు మౌనభంగం కానందువల్ల బేతాలుడు అతని వెంట బయటకు వచ్చాడు. బేతాలుడు ఆశ్చర్యంతో "వికారమార్కా! నేనీ కథే చెప్పెదనని నీకెట్లా తెలుసు" అని అడిగెను. అపుడు వికారమార్కుడు ఒక్క క్షణమాగి ఇట్లనియె!


"బేతాలా! నీవుచెప్పే కథలన్నీ నేను పత్రికలకు పంపుకొనేవాడిని. ఈ విధంగా నా బిజినెస్సు మూడుకథలు— ఆరు పత్రికలుగా ఉండేది. ఒకనాడు- అంటే మొన్న నీకిన్ని ప్లాట్స్ ఎలా తడతాయో తెలుసుకోవాలని నిన్ను వెంబడించాను. నీవు 'సెకండ్‌హాండ్' బుక్‌స్టాల్‌దగ్గర చదివిన కథ నేనూ చదివాను. ఆ కథ నాకు నిన్న చెప్పావు. మళ్ళీ నిన్న మరొక కథ చదివావు- నేనుకూడా ఆ కథ చదివి దానికి జవాబు టేప్‌చేసి తెచ్చాను" అని. తిరిగి—

"ఇకముందు ఇట్లా కాపీ కథలు చెప్పావంటే నీకు కాఫీ టిఫినేకాదు, సిగరెట్టు కూడా ఇప్పించేది లేదు" అని విస విసా వెళ్ళి రిక్షా ఎక్కేశాడు.

బేతాలుడు ఆశ్చర్యపడి రాజుకు మౌనభంగం అయినదే చాలనుకొని తిరిగి తన నూతన గృహానికి వచ్చాడు. అచ్చట భవనం కూలిపోయెను. ఇది ప్రభుత్వ "హౌసింగ్‌బోర్డు" అని తెలిసియు యిచ్చట చేరుట నాదె బుద్ధితక్కువ అని అనుకొని మరొక చెట్టుకొరకై వేట సాగించెను. ●



జీవితం చాలా అపురూపమైనది జీవించండి దర్జాగా
బ్రిల్ క్రీమ్ హెయిర్ డ్రెసింగ్
మీ జీవనశైలికి వన్నె తెస్తుంది.
ఉచితం!
మీ సొంత శైలిని రూపొందించుకోండి.
"హౌ టు లుక్ స్మార్ట్ అండ్ ఫీల్ కాన్ఫిడెంట్" అన్న
మా చిన్న పుస్తకం కోసం వ్రాయండి. జాడీ మూత లోపలి కార్క్‌తోపాటు
50 పైసల స్టాంపు జతపరిచి, ఈ క్రింది చిరునామాకు పంపండి.
హెచ్. ఎమ్. ఎమ్. లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ AJW, 1 జైసింగ్ రోడ్, న్యూ ఢిల్లీ-110001
పుస్తకం అందేందుకు, దయచేసి 4 వారాలు వ్యవధి ఇవ్వండి.




OBM/5829Tel